సిరిదేవి సింగారి చిలక... సిరిమల్లె సొగసైన నడక...||2||

అమ్మరో అందాల బొమ్మ...ఏడేడు జనమాల గూడు కడతావమ్మ...

సిరిదేవి సింగారి చిలక... సిరిమల్లె సొగసైన నడక...

ఆ ..సూరీడు నుదురెక్కితే... అల్ల సిరిలక్ష్మి నవ్విందట.. చంద్రయ్య శిరమెక్కితే.... శివ గంగ పొంగిందట...

శివ ధనుస్సు చేపట్టితే. అల్ల సీతమ్మ కులికిందట.. ఉమరాజు డమరాలలో...అల్ల హిమరాణి ఆడిందట..

కలలన్ని నిజమైతే పున్నమేనంట ... జలతారువేన్నెల్లో జలకాలేనంట...

సిరిదేవి సింగారి చిలక... సిరిమల్లె సొగసైన నడక...

ఆ ..నడియేటి నడకంటిది.. బతుకు పగడాల పడవంటిది... అడుగడుగు సుడి గుండమై... అల్లాడి పోతుంటది..

వయసేమో వరదంటిది... దాని సొగుసేమో నురగంటిది అరిటాకు కెరటాలలో....ఆటాడి పోతుంటది..

ఏ గురుడు చేసాడో ఆపడవ సేత .. ఏ బెమ్మ రాసాడో ఈ బొమ్మ రాత..

సిరిదేవి సింగారి చిలక... సిరిమల్లె సొగసైన నడక...

అమ్మరో అందాల బొమ్మ...ఏడేడు జనమాల గూడు కడతావమ్మ...

సిరిదేవి సింగారి చిలక... సిరిమల్లె సొగసైన నడక...

నెలవంక వెలిగిందట... కలికి కులదీపమయ్యిందట..

రాకాసి ఆకాశమే... రాహువై మింగిందట...

ఆ.. పసి గుండె పరితాపమే... అల్ల చితిమంటలయ్యిందట...

శోకాలే తన లోకమై .. ఏకాకి ఏడ్చిందట..

గుడి లాంటి గుండెల్లో బడవాలనంరేగి.. బంగారు కొలిమల్లే బతుకాయనంట...

సిరిదేవి సింగారి చిలక .. సిరిమల్లి సొగసైన నడక....

సిరిదేవి సింగారి చిలక ...

www.telugulyrics.org